# శ్రీ కనకమ్మ వారి ఆలయంలో త్రికాల పంచామృతాభిషేకం

## పాల్గొన్న ఆలయ చైర్మన్ కొల్లి సింహాచలం



విశాఖపట్నం, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో ఆదివారం త్రికాల పంచామృతా భిషేకం సేవ జరిగింది. ఈ సేవలో 14 మం ది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ ఆస`క్తి గల భక్తులు మార్గశిర లక్ష్మీవారంలలో రూ. 7500, మరియు లక్ష్మీవారం మినహా మిగతా రోజులలో రూ. 2500 చెల్లించి పూజలో పాల్గొ వాలని ఆలయ అధికారులు ప్రకటిం చారు. ఈ పూజలో ఆలయ కార్యనిర్వహణ ధికారిణి కె. శిరీష, ధర్మకర్తల మండలిమిగతా 2లో




నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
సోమవారం
18-12-2023
పేజీలు6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


# పంచగ్రామాల సమస్యపై నాకు సంపూర్ణ అవగాహన ఉంది

- పెందుర్తి నియోజకవర్గంలో యువగళంలో నారా లోకేష్
- పరవాడ సంతబయలు వద్ద పంచ గ్రామాల ప్రజలతో ముఖాముఖి
- టీడీపీ అధికారంలోకి వచ్చాక జీవో నెం.229 అమలు చేస్తామని హామీ
- వైసీపీ ప్రభుత్వం కమిటీ పేరుతో కాలయాపన చేసిందంటూ విమర్శలు





విశాఖపట్నం, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్ :సుధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పంచ గ్రామాల సమస్యపై తనకు పూర్తి అవగాహన ఉందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఉత్తరాంధ్రలో యువగళం పాదయాత్ర చేపడుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను పంచ గ్రామాల ప్రజలు ఆదివారం కలిశారు. పెందుర్తి నియోజకవర్గంలోని పరవాడ సంతబయలు వద్ద పంచ గ్రామాల ప్రజలతో లోకేశ్ ముఖాముఖి సమావేశం అయ్యారు. ఆయా గ్రామాల ప్రజల బాధలను ఎంతో సహనంతో విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పంచ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని స్పష్టం చేశారు. పురుషోత్తమపురం, అడవివరం, వెంకటాపురం, వేపగుంట, చీమలాపల్లి... ఉమ్మడి విశాఖ జిల్లాలోని మిగతా 2లో





## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన యువనేత లోకేష్

పెందుర్తి, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్ : తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక అన్న ఎన్టీఆర్ అని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. పెందుర్తి నియోజకవర్గం పరవాడ మార్కెట్ సెంటర్ లో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ... ఢిల్లీ పాదాల చెంత తెలుగువారి ఆత్మగౌరవం బందీగా మారిన సమయంలో ప్రపంచం మేం తెలుగువారమని కాలర్ ఎగరేసుకొని తిరిగేలా చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదవాడికి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ కల్పించాలన్న లక్ష్యంతో 2 రూపాయలకు కిలోబియ్యం, జనతా వస్త్రాల పంపిణీ, పక్కాగృహాల నిర్మాణం వంటి కార్యక్రమాలకు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుచేశారన్నారు. మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యువగలం యాత్రకు అనూహ్య స్పందన

### -టిడిపి , జనసేన నాయకులు, కార్యకర్తలతో నిండిన పరవాడ





**అనకాపల్లి, డిసెంబర్ 18 ,మేజర్ న్యూస్ ప్రతినిధి**
యువ గళం పాదయాత్రకు టిడిపి ,జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజల నుండి అనూహ్య మద్దతు లభించింది. ఆదివారం పరవాడ మండలంలో పాదయాత్ర జరిగిన ప్రదేశం పూర్తిగా జనసంద్రంతో నిండిపోయింది .ఉదయం తోటాడ నుండి మొదలైన యువగలం యాత్రలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను అనుసరిస్తూ పెద్ద ఎత్తున టిడిపి ,జనసేన నాయకులు కార్యకర్తలు, ప్రజలు వెన్నంటి నడిచారు. ఉదయం నుండి టిడిపి జనసేన నాయకులు, లోకేష్ బసచేసిన మిగతా 2లో

## నేడు యువగళం పాదయాత్ర

విశాఖపట్నం, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర పెందుర్తి నియోజక వర్గంలో ఆదివారం సాగింది. ఆదివారం ఆయన పాదయాత్రలో నడిచిన దూరం 17.6 కి.మీ. ఇప్పటివరకు నడిచిన మొత్తం దూరం 3119 కి.మీ.గా రికార్డులకెక్కింది. 226వరోజు అయిన సోమవారం యువగళం పాదయాత్ర గాజువాక నియోజక వర్గంలో జరుగనుంది. పాదయాత్ర వేళలు బట్టి ఇలా సాగనుంది.

**గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం**

**ఉదయం:**8.00 విశాఖ సిడబ్ల్యుసి-1 క్యాంప్ సైట్ వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభం.-8.45 నెహ్రూ పార్కు వద్ద ఆర్మీ ఉద్యోగులతో సమావేశం.-9.00 తెలుగుతల్లి విగ్రహం వద్ద స్టీల్ ప్లాంట్ నిర్వాసితులతో సమావేశం.-10.00 దుర్గానగర్ బస్టాప్ వద్ద పద్మశాలి సామాజిక వర్గీయులతో భేటీ.-10.15 వై.జంక్షన్ లో యువనేతతో కలిసి శ్రామికుల అడుగులు.10.30 లయన్స్ క్లబ్ వద్ద గంగవరం పోర్టు డిపి ఉద్యోగులతో భేటీ.10.35 హనుమాన్ టెంపుల్ వద్ద స్థానికులతో మాటామంతీ. 10.40 జగ్ జంక్షన్ వద్ద టూవీలర్ మెకానిక్ లతో సమావేశం.10.45 కెనరా బ్యాంక్ వద్ద స్థానికులతో మాటామంతీ.10.50 చినగంట్యాడలో యువనేతతో కలిసి రైతుల అడుగులు.11.05 ఎస్ఎఫ్ఎస్ స్కూలు వద్ద హమాలీ వర్కర్లతో సమావేశం.11.15 హనుమాన్ కమ్యూనిటీ వద్ద జంగమ సామాజికవర్గీయులతో భేటీ.11.20 వంటిల్లు జంక్షన్ వద్ద ఆటో డ్రైవర్లతో సమావేశం.11.30 ఓల్డ్ గాజువాక జంక్షన్ లో యువనేతతో యువత అడుగులు.11.45 సిఎంఆర్ జంక్షన్ లో స్వర్ణకారులతో సమావేశం.12.00 ఆర్ కె హాస్పటల్ వద్ద స్థానికులతో మిగతా 2లో

# సమ్మెలు,ధర్నాలు,ఆందోళనలతో అధికార పార్టీ ఉక్కిరి బిక్కిరి



కొత్తూరు,డిశంబర్17(మేజర్‌న్యూస్)శాసనసభఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ శర వేగంగా మారుతున్నపరిణామాలు అధికార పార్టీ నేతల్లో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయని విమర్శలు భాహటంగా విన్పిస్తున్నాయి. బయటకు మేకపోతు గాంభీర్యంచూపిస్తున్నా నాయకులు మాత్రం లోలోపల ఆందోళన చెందు తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.సమస్యలు పరిష్కారం కోసం గత మూడు రోజులుక్రితం నుండి అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్సమ్మె చేస్తున్నారు. అదేవిధంగా యన్ ఆర్ జి యస్ఫీల్డ్ అసిస్టెంట్స్ జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ఎదుటసోమవారం ధర్నాలకు క్షేత్రసహాయకుల రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. విద్యా శాఖ పరిధి లోపనిచేస్తున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు.ప్రస్తుతం16 నుండి19వరకు పెన్ డౌన్ చేపట్టారు.20 తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ప్రభుత్వానికి నోటీస్ ఇచ్చారు. రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు ఆశావర్కర్లు తమ డిమాండ్ల సాధన కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట 36 గంటల ధర్నా చేపట్టారు. ప్రభుత్వంనిర్భందంగా ఆందోళన కారులను అరెస్ట్ లు చేసిధర్నా భగ్నం చేశారు.ఆశావర్కర్లు సమస్యలు ప్రభుత్వం పరిష్కరించ నట్లైతే నిరవధిక సమ్మె చేస్తామని ఆశావర్కర్లు హెచ్చరించారు. వివిధ శాఖలకు చెందిన తాత్కాలిక ఉద్యోగులు ఆందోళనల కు దిగితే కొంతవరకు పరిపాలన స్తంభించే అవకాశాలు ఉంటాయన్న విమర్శలు విన్పిస్తున్నాయిఇప్పటికే అభ్యర్థులు మార్చాలన్న పార్టీ ఆలోచన లో ఉండగా అధికార పార్టీ నేతల్లో తీవ్ర ఉత్కంట నెలకొని ఉందన్న వార్తలు విన్పిస్తున్నాయి. జిల్లా లోమూడు నియోజక వర్గాల్లో అభ్యర్థులను మార్పుచేస్తారన్న వార్తలు సోషల్ మీడియా లో విస్తృతంగాప్రచారం ఊపందు కొంది. ఏది ఏమైనా అంగన్వాడీ లు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు, ఆశావర్కర్లు ఆందోళన అధికార పార్టీ కితల నొప్పిగా మారనుందని రాజకీయ పరిశీలకులుభావిస్తున్నారు.

# దసపల్లా రహదారి పేరిట రూ. వెయ్యి కోట్ల టీడీఆర్ కుట్ర...!

### వైసీపీ ఉత్తరాంధ్ర ఇన్చార్జిలు విజయ సాయిరెడ్డి , వైవి సుబ్బారెడ్డిల భారీ స్కాం

### ప్రభుత్వ డబ్బుతో ప్రైవేటు నిర్మాణాలకు ప్లాన్-జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపణ



విశాఖపట్నం,డిసెంబర్ 17, మేజర్‌న్యూస్ :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జిగా వచ్చిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మూడు వేల కోట్ల విలువైన దసపల్లా హిల్స్ భూములను నిబంధనకు విరుద్ధంగా కొట్టేశారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. ఆదివారం పబ్లిక్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ కుంభకోణాన్ని ఆపుతానంటూ తెరపైకి వచ్చిన తాజా ఇన్చార్జ్ వైవి సుబ్బారెడ్డి చివరకు ఆయనతో కుమ్మక్కై రూ. 2 వేల టీడిఆర్ స్కామ్ కు తెరలేపారన్నారు. విశాఖ నగర ప్రజలు ఎవరు అడగకుండానే దసపల్లా హిల్స్ లో ప్రస్తుతం ఉన్న 40 అడుగుల రోడ్డును 100 అడుగుల రోడ్డుగా విస్తరించి అందుకోసం వెయ్యి కోట్ల రూపాయల పరిహారం టీడిఆర్ రూపం లో ఇవ్వటానికి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ అధికారులు సిద్ధమయ్యారన్నారు. అభివృద్ధి కంటే కుంభకోణాలకే ప్రాధాన్యాలు ఇచ్చే సీఎం పేషీ ప్రత్యేక అధికారి ధనుంజయ రెడ్డి, అవినీతి ఆరోపణలతో జైలుకెళ్లి వచ్చిన మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వై శ్రీలక్ష్మి ఈ స్కాం కోసం విశాఖ అధికారులతో పదేపదే సమీక్షలు జరుపుతున్నారని ఆరోపించారు. వారు చెప్పిందే తడవుగా నిబంధనలకు విరుద్ధంగా యువ ఐఏఎస్ అధికారి అయిన జీవీఎంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశారని, ప్రధాన మిగతా 2లో

## యువగళం ముగింపు సభ విజయవంతం చేయాలి



పాలకొండ (మేజర్‌న్యూస్)యువగళం ముగింపు సభ విజయవంతం చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్ మిగతా 2లో

# గూడెంలో చెరువుని కప్పేస్తున్న వైసీపీ నేత

- కళ్ళముందే కప్పేస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- ముడుపులు తీసుకుని ఆక్రమణ కి ప్రోత్సాహిస్తున్నట్టు ఆరోపణలు
- ప్రభుత్వ చెరువుని, ప్రభుత్వ భూమిని జిరాయితీ గా ఇప్పటికే రికార్డులు మార్పు?
- ఏపీ వాల్టా యాక్టుకి తూట్లు





**విజయనగరం బ్యూరో డిసెంబర్ 17 మేజర్ న్యూస్ :**అధికార అంగబలం చూసుకుని ఓ వై. సీ. పీ నేత ఆగడాలకు అడ్డూ, అదుపూ లేకుండా పోతుంది. స్థానిక రెవెన్యూ సిబ్బందిని చేతుల్లో పెట్టుకుని తనకు నచ్చినట్టుగా ప్రభుత్వ భూములను స్వాహా చేసేందుకు పథక రచన చేపట్టాడు. అందులోభాగంగా గూడెం రెవిన్యూ లో రామాధుల చెరువుని కప్పేస్తున్నాడు. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన ఓ వై.సీ.పీ కీలకనేత మిగతా 2లో




# పంచగ్రామాల సమస్యపై నాకు సంపూర్ణ అవగాహన ఉంది

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఐదు గ్రామాలను పంచ గ్రామాలుగా పిలుస్తారని అయితే ఇక్కడి ప్రజలది విచిత్రమైన సమస్యగా పేర్కొన్నారు. అందుబాటులో వందల ఎకరాల భూమి ఉన్నా వాటిపై యాజమాన్య హక్కు మాత్రం స్థానికులకు ఉండదని తద్వారా అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. వ్యవసాయ భూమి అయినా, నివాసం ఉండే స్థలం అయినా సమస్య ఒకటేనని అక్కడి ప్రజల సొంతం అంటూ ఏదీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రైతువారీ పట్టాలపై వాటిని సాగు చేసుకుంటుంటారని, వారు ఎలాంటి ఆస్తిని అమ్ముకోలేకపోవడం దారుణమన్నారు. సింహాద్రి అప్పన్నకు విశాఖ, విజయనగరం జిల్లాల్లో 32 గ్రామాల్లో భూములు ఉన్నాయని, మిగతా గ్రామాల్లో ఎక్కడా వివాదాలు లేకపోయినా.... ఈ ఐదు గ్రామాల్లో మాత్రం భూములు వివాదాస్పదంగా మారాయన్నారు. పంచగ్రామాల ప్రజల తరపున ప్రతినిధులు మాట్లాడుతూ పంచగ్రామాల సమస్యల వల్ల లక్ష మంది ఇబ్బంది పడుతున్నారని, కనీసం పిల్లల చదువులు, పెళ్లిళ్ళ, వైద్యం కోసం ఆస్తులు అమ్ముకునే వీల్లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆఖరికి ఇంటికి మరమ్మతులు కూడా చేయించుకోవడం సాధ్యం కాని పరిస్థితుల్లో పంచ గ్రామాల ప్రజలు జీవిస్తున్నారని కన్నీంటిపర్యంతమయ్యారు. దీనిపై లోకేస్ స్పందిస్తూ గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో జీవో నెం.578 తీసుకువచ్చి ఈ భూములను క్రమబద్ధం చేయాలని భావించినా, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడ్డు తగిలారని లోకేశ్



ఆరోపించారు. ప్రజలెవరూ డబ్బులు కట్టొద్దు... నేను అధికారంలోకి వచ్చి ఉచితంగా క్రమబద్ధీకరిస్తానని అక్కడి ప్రజలతో వైఎస్ చెప్పారని ఆరోపించారు. కానీ వైఎస్ అధికారంలోకి వచ్చాక ఓ కమిటీ వేశారని, దాంతో సమస్య మరింత సంక్లిష్టంగా మారిందని లోకేశ్ వివరించారు. కాగా, పంచ గ్రామాల సమస్యలపై తీసుకువచ్చిన జీవో నెం.229 కూడా ముందుకు కదలడంలేదని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెం.229 అమలు చేసి, సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని ఇస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ న్యాయ విభాగంలో పనిచేసేవారు కోర్టుకు వెళ్లి జీవో నెం.229 అమలును అడ్డుకున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే అదీప్ రాజ్ కూడా ఎన్నికల ముందు... సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చి, గెలిచాక చేతులెత్తేశాడని లోకేశ్ ఆరోపించారు. గత నాలుగున్నరేళ్లుగా వైసీపీ ప్రభుత్వం కమిటీ పేరుతో కాలయాపన చేసిందని మండిపడ్డారు



## శ్రీ కనకమ్మ వారి ఆలయంలో త్రికాల పంచామృతాభిషేకం

(మొదటి పేజీ తరువాయి)

చైర్ పర్సన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు బి. సత్య రూపవాణి, ఎం. ధనలత, బి. వెంకటరత్నం, వి. మారుతి ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం, ఎస్. సురేష్ మరియు ఆలయ సహాయకార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

**భక్తులకు ఉచిత అన్నదాన సౌకర్యం:-**

మార్గశిరమాసోత్సవముల సందర్భముగా శ్రీ అమ్మవారిని దర్శించుకొను భక్తుల రద్దీ దృష్ట్యా డిసెంబర్ 13 నుండి జనవరి 11 వరకు భక్తుల సౌకర్యార్ధము ఉచిత అన్నదాన కార్యక్రమం కొత్త రోడ్డు వద్ద గల శ్రీ జగన్నాథ స్వామి వారి ఆలయ ప్రాంగణములో నిర్వహిస్తున్నామని ప్రకటించారు. అందులో బాగముగా ఆదివారం 2 వేల మంది భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ చేయుట జరిగిందన్నారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు:-**

శ్రీ అమ్మవారి మార్గశిరమాసం ఉత్సవాలలో బాగంగా నెలరోజులు ఆలయ ప్రాంగణంలో వివిధరకములైన సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయుట జరుగును. అందులో బాగముగా ఈ రోజు అనగా తేది: 17-12-2023న సా.. 6.00 గం..లకు ఎ. సాయి సురేఖ, సాయి సురేఖ డాన్స్ అకాడమీ విశాఖపట్నం వారిచే కూచిపూడి నృత్యం, అనగా 18న సాయంత్రం 6.00 గం..లకు కె. రంగారావు, స్వరరంజని లలిత సంగీత సాంస్కృతిక సంస్థ, విశాఖపట్నం వారిచే కూచిపూడి నృత్యం ఏర్పాటు చేశారు.

## యువగలం యాత్రకు అనూహ్య స్పందన

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతానికి చేరుకుని ఆయనతో మాట్లాడారు . ప్రధాన సమస్యగా మారిన సింహాచలం దేవస్థానం భూ సమస్యపై అక్కడ నాయకులతో బస చేసిన ప్రదేశంలో ప్రత్యేకంగా సమావేశమై తమ పార్టీ అధికారంలోకి రాగానే సింహాచలం దేవస్థానం నిర్వాసితులకు మంచి జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు .పలు సంఘాలతో జరిగిన సమావేశంలో పాల్గొంటూ నారా లోకేష్ ఆదివారం సాయంత్రం పరవాడ చేరుకుని పరవాడలో గల టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫార్మా కాలుష్యం కారణంగా ఇబ్బందులు పడుతున్న తమ గ్రామాన్ని తరలించడానికి తాడి గ్రామానికి చెందిన ప్రజలు నారా లోకేష్ కు వినతి పత్రం అందజేశారు .పరవాడ గ్రామంలో ఫార్మా కాలుష్యం కారణంగా పెద్ద చెరువులో చేపలు మృత్యువాత చెందుతున్నాయని అంటూ ఫార్మా కాలుష్యం భా రినుండి తమరు రక్షించాలని పలువురు వినతిపత్రం అందించారు .పరవాడ మండలంలో అనేక పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా స్థానికేతర్లకే ఎక్కువగా అవకాశం కల్పిస్తున్నారని స్థానికులు వినతిపత్రం ద్వారా తెలిపారు .గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్స్ నారా లోకేష్ ను కలుసుకుని తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా ప్రభుత్వం అణచివేత ధారణకు పాల్పడుతోందని అంటూ తమ సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా ఆయన దృష్టికి తీసుకువచ్చారు .మరోవైపు నారా లోకేష్ పాదయాత్రలో స్థానిక టిడిపి నాయకులు, జనసేన నాయకులు పోటా పోటీగా పెద్ద ఎత్తున కటౌట్లు బ్యానర్లు ఏర్పాటు చేసి రహదారులను పసుపు మయం చేశారు. పరవాడ మండలంలో యువ గలం లో లోకేష్ తో పాటు శ్రీకాకుళం ఎంపీ కింజరపు రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మాజీ ఎంపీపీలు పైలా జగన్నాథరావు మాసవరపు అప్పలనాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న ,బీసీ సంఘం నాయకులు అట్టా సన్యాసి అప్పారావు కుంద్రపు మధు, జనసేన నాయకులు రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు జనసేన అధికార ప్రతినిధి బుగుడు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు యువగళం పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

మాటామంతీ.12.10 పోలీస్ స్టేషన్ జంక్షన్ లో తలసేమియా పేషెంట్లతో సమావేశం.12.25 టిఎస్ఆర్ అండ్ టిబికె కాలేజి వద్ద లాయర్లతో సమావేశం.12.30 శ్రీనగర్ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో సమావేశం.1.15 వడ్లమూడి జంక్షన్ లో భోజన విరామం.2.00 భోజన విరామస్థలంలో అగ్రిగోల్డ్ బాధితులు, మీసేవా నిర్వాహకులతో ముఖాముఖి.సాయంత్రం4.00 వడ్లమూడి జంక్షన్ వద్ద నుంచి పాదయాత్ర కొనసాగింపు.4.15 కూర్మపాలెం జంక్షన్ లో స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సమితి ప్రతినిధులతో భేటీ.5.00 గ్రేటర్ విశాఖ శివాజీనగర్ లో యువగళం పాదయాత్ర ముగింపు, పైలాన్ ఆవిష్కరణ.

## దసపల్లా రహదారి పేరిట రూ. వెయ్యి కోట్ల టీడీఆర్ కుట్ర...!

(మొదటి పేజీ తరువాయి)

రహదారుల విస్తరణకు పిసరంత ప్రయత్నం కూడా చేయని జీవీఎంసీ విజయసాయిరెడ్డి , సుబ్బారెడ్డి ల ఒత్తిడితో ధనుంజయ రెడ్డి శ్రీ లక్ష్మీల ప్రోద్బలంతో అసలు రద్దీ లేని దసపల్లా హిల్స్ రోడ్ విస్తరణకు నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. జీవీఎంసీతో ప్రత్యేక కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేసి ఆ రహదారి నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయిం చారన్నారు. దసపల్లా హిల్స్ లో ప్రస్తుతం ఉన్న రహదారి అలాగే ఉంటే అక్కడ ఐదు అంతస్తులకు మించి భవన నిర్మాణానికి అవకాశం లేదని దీనిని దృష్టిలో ఉంచుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడి జీవీఎంసీతో 100 అడుగుల రహదారిక విస్తరణకు నోటిఫికేషన్ ఇప్పించారన్నారు. 100 అడుగుల రహదారి కారణంగా లబ్ధిదారుగా మారే విజయ్ సాయి రెడ్డి బృందం లబ్ధి పొందే ఎస్యూర్ ఎస్టేట్స్ తో ఆ విస్తరణకు సంబంధించిన భూమిని గిఫ్ట్ గా ఇప్పించవచ్చున్నారు. అందుకు విరుద్ధంగా ప్రస్తుతం అక్కడ గజం విలువ 98 వేల రూపాయలు ఉంటే దానిని రెండు లక్షల రూపాయలకు పెంచి టీడీఆర్ ని కొట్టేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారన్నారు. గతంలో జిల్లా కలెక్టర్ మల్లికార్జున్ సబ్ డివిజన్ చేసిన టౌన్ సర్వే రికార్డులను ప్రాతిపదికగా తీసుకోవాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా పాత సర్వే నెంబర్లతో జీవీఎంసీ తో నోటిఫికేషన్ ఇప్పించారన్నారు. అంటే ఇందులో దశాబ్దాల నాటి సర్క్యూట్ హౌస్, పార్క్ స్థలాలు, జీవీఎంసీ వాటర్ ట్యాంకులను ఇతర ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ ఆస్తులు గా చూపించి టీడీఆర్ కు అర్హత సంపాదించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఈ ప్రయత్నం విశాఖ నగరానికి తీరని నష్టం చేసేదని తెలిసినా సీఎం పేషీ ఓ ఎస్ డి ధనుంజయ రెడ్డి మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మి పదేపదే విశాఖ వచ్చి ఉన్నతాధికారులతో సమీక్ష లు, పనులు చేయిస్తున్నారని ఆరోపించారు.

## గూడెంలో చెరువుని కప్పేస్తున్న వైసీపీ నేత



గ్రామంలోని రామాదుల చెరువుకి ఆనుకుని ఉన్న కొంత భూమిని కొనుగోలు చేసాడు.అదే భూమికి ఆనుకుని సర్వే నెంబర్ : 189-2, లో ఎ.3.26 సెంట్లు విస్తీర్ణం రామాధుల చెరువు ఉంది. సదరు చెరువుని కూడా కప్పేస్తే చెరువు విస్తీర్ణ ప్రాంతం కూడా తన ఆదీనం లోకి వచ్చేస్తోందని నిర్ణయించుకున్నాడు. అందులో భాగంగా స్థానిక రెవెన్యూ సిబ్బందిని చేతుల్లో పెట్టుకుని, మూడు జే.సీ.బీ లతో పగలు, రాత్రి అని తేడా లేకుండా చెరువుని కప్పేస్తున్నారు. ఈ తమ కళ్ళముందే చెరువుని కప్పేస్తున్న రెవెన్యూ సిబ్బంది పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. రైతులు గట్టిగా ఒత్తిడి తీసుకొస్తే స్థానిక వీ. ఆర్. ఓ తూతూ మంత్రంగా సంఘటన స్థలానికి వెళ్లి వచ్చేయడమే తప్ప చర్యల చేపట్టడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా సదరు వై. సీ.పీ నేత నుండి భారీగా ముడుపులు తీసుకుని, ఆ నేత అనుచరుల పేరు మీదుగా సంబంధిత చెరువుని, జిరాయతీ భూమిగా ఇప్పటికే రికార్డులు మార్చినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ చెరువు కింద సుమారు 20 ఎకరాల ఆయకట్టు ఉంది. దీనికి సంబంధించిన రైతులు స్థానిక వీ. ఆర్. ఓ, తహసీల్దార్ లకు చెరువుని కప్పేస్తున్నట్టు పలుమార్లు తెలిపారు. అయితే రెవెన్యూ అధికారులు తమని లెక్క చేయడం లేదని అక్కడి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే చెరువు పై ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు సుమారు 9 లక్ష లు రూపాయలు విలువ చేసే గట్టు ఒరలు, పూడిక తీత పనులు కూడా చేపట్టారు. సంబంధించిన ఉపాధి హామీ అధికారులు చెప్పినప్పటికీ వారి మాటలు పెడచెవిన బెట్టి ధర్జా గా కప్పేస్తున్నట్టు సర్వత్రా చర్చ జరుగుతోంది. వాస్తవంగా చెరువులను సంరక్షించేందు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాల్టా యాక్టుకి సంబంధిత కబ్జాదారునితో పాటు రెవిన్యూ అధికారులు తూట్లు పొడుస్తున్నట్టు మండలం మొత్తం ప్రచారం సాగుతోంది. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతధికారులు కలుగజేసుకుని తగు చర్యలు చేపట్టాలని అక్కడి రైతులు కోరుతున్నారు

## లంకాపట్నం ధలిత సంఘం నాయకుడు అప్పా రావు కుటుంబంతో కలిసి భోజనం చేసిన సిరి సహస్ర



విజయనగరం టౌన్, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్: విజయనగరం పట్టణంలోని ,లంకా పట్నంలో ధలిత సంఘం నాయకుడు స్థానిక సోము అప్పారావు ఆహ్వానం మేరకు విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ , వై.యస్.ఆర్.సీపీ.జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు పసుపు కుంకుమ తాంబూలాలతో బట్టలు ఇచ్చి సాంప్రదాయకంగా వారి కుటుంబ సభ్యులతో , స్థానికులతో, లంకాపట్నం వాసులతో సరాదాగా గడిపారు. తమ వాడలకి విచ్చేసినందుకు స్థానిక లంకాపట్నం వాసులు ఆనందంతో సిరమ్మకు స్వాగతం పలికారు.

## మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

**మాకవరపాలెం, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం భీమబోయినపాలెంలో నిర్మాణం చేపడుతున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.500 కోట్లతో నిర్మాణం చేపడుతున్న మెడికల్ కళాశాల నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు లోగా మీ నిర్మాణం పనులు పూర్తవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, వైసిపి నాయకులు, అధికారులు పాల్గన్నారు.

## సమ్మెకు సిద్ధమవుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు



మెలియాపుట్టి, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు కి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలనీ,పనిదినాల టార్గెట్ విధానం రద్దు చేసి, ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, మునిసిపాలిటీ పరిధిలో విలినమైన గ్రామ పంచాయితీలకు యధావిధిగా ఉపాధి హామీ పథకం అమలు చేయాలనీ, 3 సంవత్సరాలు పూర్తిచేసిన క్షేత్ర సహాయకులు అందరికీ. ఎఫ్ టి ఈ అమలు చేయాలనీ, అర్హత కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పదోన్నతిని కల్పించాలనీ జెఎం, ఎస్ఎం, ఎఫ్ ఏ అనే భేదం లేకుండా అందరిని క్షేత్ర సహాయకులుగా కొనసాగించాలని, ఎవరైనా క్షేత్ర సహాయకులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు ఎక్స్ గ్రేషియా అమలు చేయాలనీ తదితర డిమాండ్ల సాధనకై రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు తామంత ధర్నాకు వెళు తున్నట్లు మెలియాపుట్టి మండల ఫీల్డ్ అసిస్టెంట్లు శనివారం స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందించారు. ఫీల్డ్అసిస్టెంట్ల రాష్ట్ర (సిఐటియు అనుబంధ సంస్థ) యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా డిశంబర్ 18వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని, అలాగే 2024 జనవరి 5వ తేదీన "చలో విజయవాడ" కార్యక్రమానికి మండలంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లందరూ వెళ్తున్నామనీ ఈ రెండు రోజులు తాము విధులకు హాజరు కాలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకుల సంఘ అధ్యక్షుడు తామాడ భాస్కరరావు తదితర క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## యువగలం ముగింపు సభ విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గం బాధ్యులు నిమ్మక జయకృష్ణ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు . ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పంచాయతీ నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొనివిజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపధ్యక్షులు గొట్టుముక్కల కోటేశ్వరరావు,పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు గండి రామినాయుడు, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ వెన్నపు శ్రీను,అంపోలు శ్రీను, జవరాజు,మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్స్ ఆవిష్కరణ



**అరకులోయ, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** అరకులోయ లూథరన్ మిషన్ డైరెక్టర్ రెవరెండ్ బి.ఈ. సంజీవ్ కుమార్ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆదివారం ఆవిష్కరించారు. పరిశుద్ధ మేరీమాత లూథరన్ దేవాలయంలో పాస్టర్ల సమక్షంలో లూథరన్ మిషన్ 2024 సంవత్సరం క్యాలెండర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా లూథరన్ మిషన్ పాస్టర్లు సత్యానందం, అబ్రహం, దావీదు మాట్లాడుతూ అరకులోయ, బెంజిపూర్, పిట్టమామిడివలస, కరసాలిగుడ, చీరలమామిడివలస, సుకురుగుడ, పెదలబుడు, సొనభ, నిమ్మలపాడు, సంకిడిపుట్టు, రాళ్ల మత్స్యపురం, పడకపుట్, మూలపట్టం, కంగారుమామిడి గ్రామాలలోని ప్రార్ధన మందిరాలకు ఉచితంగా నూతన సంవత్సర క్యాలెండర్లను అందజేస్తామన్నారు. ఈ విషయాన్ని ఆయా ప్రార్ధన మందిరాల నిర్వాహకులు గమనించాలని పాస్టర్లు కోరారు.

## నల్లమారమ్మతల్లి గుడి వద్ద పూర్వ విద్యార్థుల కలయిక



**మునగపాక, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995లో పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాటిపల్లి నల్లమారమ్మతల్లి గుడి వద్ద కలుసుకొని చిన్ననాటి ముచ్చట్లు నెమరు వేసుకున్నారు. తమతో చదువుకుని తోటి మిత్రులను కలుసుకోవడానికి ప్రత్యేకంగా మేఘాలయ నుండి వచ్చిన మిలటరీ హవల్దార్ పెంటకోట పట్టాభి నీ అభి నందించి సన్మానించారు.ప్రొఫెసర్ దొడ్డి వెంకటరమణ, పోలీస్ డిపార్ట్మెంట్ నుండి మన్నే జయప్రకాష్, డాక్టర్ కొనతాల రవి విచ్చేయడం ఈ వేదికలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తిమ్మరాజుపేట నుండి వచ్చిన కోయిలాడ శివాజీ పాటలు పాడి అలరించడమే కాకుండా ధ్యాన ప్రాధాన్యతను వివరించి ధ్యానం చేయించారు పుస్తకాలు పంపినీ చేశారు. ఆటల పోటీలు పాటలు పోటీలు మహిళలకు నిర్వహించారు.మిత్రుల కలయికకు ఎక్కువ శ్రద్ధ తీసుకున్న కర్రి భాస్కరరావు ఎల్లపు నాగేశ్వరరావు, మల్ల పరదేశి నాయుడు, బీశెట్టి లక్ష్మణరావు ఎల్లపు మోహన లను తోటి మిత్రులు అభినందించారు.

## అలరించిన వినోద వల్లరి



విశాఖపట్నం:- విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం జరిగిన క్రియేటివ్ కామెడీ క్లబ్ వారి వినోద వల్లరి ఆలరించింది. విశాలాంధ్ర పుస్తక మహోత్సవ ముగింపు సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం వినోద వల్లరి అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణం లో జరిగింది. హాస్యరత్న వేముల భాస్కరాచారి,కుమారి మల్లిక, తాళాభక్తుల లక్ష్మీప్రసాద్, సరగడ చిన్నరెడ్డి, శ్రీమతి పద్మ గర్లచే చేసిన కామెడీ స్కిట్స్, జోక్స్, పేరడీ సాంగ్స్, జానపద గీతాలు అలరించాయి సభ ప్రారంభానికి ముందు అరసం జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు ను క్రియేటివ్ కామెడీ క్లబ్ వారు ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షులు మేడా మస్తాన్ రెడ్డి సారధ్యంలో జరిగిన కార్యక్రమంలో కె వి ఎస్ మూర్తి, వెలమల సిమ్మన్న, పరమేశ్వరరావు, పి ఎ రాజు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తుల పోస్టులు భర్తీ చేయకపోవటమే దేశంలో 5 కోట్ల కేసులు పెండింగుకు కారణం

### అఖిలభారత మానవ హక్కుల సంఘం జిల్లా చీఫ్ కొత్తలి గౌరి నాయుడు



**విజయనగరం టౌన్, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** భారతదేశంలో గల న్యాయ స్థానాలలో న్యాయమూర్తుల పోస్టులు భర్తీ చేయకపోవటమే దేశంలో అయిదు కోట్ల కేసులు పెండింగ్ కు కారణమని అఖిలభారత మానవ హక్కుల సంఘం జిల్లా చీఫ్ కొత్తలి గౌరి నాయుడు ఆరోపించారు. విజయనగరం జిల్లాలోని అఖిలభారత మానవ హక్కుల సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ. ఇటీవల కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ లోక్సభ కు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానములో దేశంలో ఐదు కోట్ల కేసులు పెండింగు లో ఉన్నాయని తెలియపరచడం న్యాయశాఖ మంత్రి అసమర్థతను బట్టబయలు చేస్తుందని ఇందుకు న్యాయస్థానాలలో న్యాయమూర్తులను భర్తీ చేయకపోవడం ఒక కారణమైతే దేశంలో అనేక రాష్ట్రాలలో అతి ఘోరమైన నేరాలలో జైల్లోకి వెళ్లి బెయిల్ పై వచ్చి సమాజంలో తిరుగుతూ మరిన్ని నేరాలు చేసేందుకు న్యాయస్థానాలు అవకాశం కల్పిస్తున్నాయని, నేరస్తుడు అతి క్రూరమైన తప్పిదం చేసిన వాళ్ళకి తక్కువ సమయంలో శిక్షపడేలా చేయటం వలన కేసులో సంఖ్య తగ్గించే అవకాశం ఉందని, కానీ మనదేశంలో రాజకీయ ఒత్తిళ్ల వల్ల ఘోరమైన నేరాలు చేసిన వాళ్లు కూడా బయట తిరుగుతూ సమాజములన్నీ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, కేంద్ర న్యాయశాఖ ఇటువంటి విషయాలను పరిగణములోకి తీసుకొని భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలను పరిగణంలోకి తీసుకొని, రాజకీయ ఒత్తుళ్లకు తలగకుండా పేద, ధనిక అనే తారతమ్యాలు లేకుండా దోషులకు సత్వరం శిక్షపడేలా చేసిన నాడే కేసులు పెండింగ్ తగ్గుముఖం పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని రాష్ట్రాల్లో జరిగిన క్రూరమైన నేరాలపై ముద్దాయిలు బెయిల్ పై విడుదలై ఊరేగింపుగా అదే గ్రామాల్లో తిరగడం పట్ల ఆ గ్రామాలలో ప్రజలు మరింత భయభ్రాంతులకు గురవుతారని గౌరి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది న్యాయమూర్తులు వల్ల న్యాయం జరుగుతున్నప్పటికీ మరికొందరు రాజకీయ ఒత్తులకు లోబడి దోషులను శిక్షించకపోవడం న్యాయస్థానానికి ద్రోహం చేసినట్లేనని కావున కేంద్ర న్యాయశాఖ వెంటనే స్పందించి న్యాయమూర్తుల భర్తీలను వెంటనే నిర్వహించి పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కారం అయ్యేలా చూడాలని ఆయన కోరారు.

## గ్రంధాలయంలో బుక్ రీడింగ్ కార్యక్రమం

**గొలుగొండ, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** విద్యార్థులు పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని గొలుగొండ గ్రంథాలయం అధికారి ఎన్.రాజబాబు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆదివారం బుక్ రీడింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు దినపత్రికలు చదివించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదవాలన్నారు.

## అనకాపల్లి లో ఆడారి కిషోర్ కుమార్ కుటుంబ సభ్యులతో నారా లోకేష్ ఆత్మీయ సమావేశం



విశాఖ పట్నం, డిసెంబర్ 17, 2023 (డి ఎన్ ఎస్): తెలుగుదేశం పార్టీ యువనేత ఆడారి కిషోర్ కుమార్ కు, కుటుంబ సభ్యుల తో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆత్మీయ సమావేశం అయ్యారు.యువగళం పాదయాత్ర నాగులా పల్లి దాటి హరిపాలెం రాత్రి బస వద్ద కలిశారు. ఈ సందర్భంగా ఆడారి కిషోర్ కుమార్ చేస్తున్న ఉద్యమాలకు కుటుంబ సభ్యుల సహకారం అందించడం అభినందనీయం అన్నారు. త్వరలోనే మంచి శుభ వార్త వింటారని తెలిపారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర కు అనకాపల్లి రోడ్డులో ఆడారి కిషోర్ కుమార్ బృందం ఘనస్వాగతం పలికింది. ఈ పాదయాత్ర లో డ్రోన్ కెమెరాల ద్వారా పూల వర్షం కురిపించారు. నారా లోకేష్ కు ఘన స్వాగతం అనే బ్యానర్లను లేజర్ ద్వారా ప్రదర్శించడం. ఆకర్షణగా నిలిచిందినాగులాపల్లి రోడ్డు నుంచి అనకాపల్లి లోకి ప్రవేశించిన నారా లోకేష్ కు ఆడారి కిషోర్ కుమార్ యువ సైన్యం పసుపు రంగు గొడుగులు, తెలుగు దేశం పార్టీ జండాలతో రోడ్డు కు ఇరువైపులా బారులు తీరి పాదయాత్రకు స్వాగతం పలికారు.ఈ యాత్రలో నారా లోకేష్ వెంట పాయకరావు పేట నుంచి అడుగుతులు వేస్తున్న యువనేత ఆడారి కిషోర్ కుమార్ లోకేష్ కు అందరిని పరిచయం చేశారు. యువగళం పాదయాత్రను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో నిర్వహించాలి అనే సంకల్పంతో ఆడారి కిషోర్ కుమార్ మూడు అత్యాధునిక ప్రచార రథాలను గ్రామా గ్రామాల్లో త్రిప్పుతున్నారు. యాత్రలో లోకేష్ వెంట కదులుతూ. . తెలుగుదేశం పూర్వ వైభవాన్ని సంతరించుకునే విధంగా ఆడారి కిషోర్ కుమార్ ప్రచారాన్ని సాగిస్తున్నారు.ఆడారి కిషోర్ కుమార్ చేస్తున్న ప్రచారానికి, గల్లీ నుంచి ఢిల్లీ వరకూ చేపట్టిన ఉద్యమాలకు లోకేష్ అభినందనలు తెలిపారు. యువత ఈ స్థాయిలో ఉద్యమిస్తే పార్టీ తప్పక పూర్వ వైభవాన్ని సాధిస్తుందన్నారు.ఈ పాద యాత్రలో ఆడారి కిషోర్ కుమార్ యువసైన్యం ప్రతినిధులు దివాకర్ శ్రావణ్, మహేష్, టీడీపీ నాయకులు, జనసేన నాయకులూ, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు



అరకులోయ, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటయింది. ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.బి.ఎల్. స్వామి, బి. అచ్చిబాబు, పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.సత్యనారాయణ సమక్షంలో కొత్త కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. స్థానిక గిరిజన ఉద్యోగుల సంఘం కార్యాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించిన ఏపీటీఎఫ్ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి వ్యవహరించారు. ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు ప్రధాన భూమిక పోషించడంతో నూతన కార్యవర్గం ఎన్నికలు పశాంతంగా ముగిశాయి.ఎ ఎస్ ఆర్ జిల్లా ఏపీటీఎఫ్ నూతన అధ్యక్షుడుగా రావుల. జగన్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శిగా కొర్ర. ధనుర్జోయ్, ఉపాధ్యక్షులుగా పి. కొండమ్మ, ఆర్. నాగేశ్వరరావు,ఎ. శ్యాంసుందర్, డి.శశికుమార్, సంయుక్త కార్యదర్శులుగా డి. సన్యాసిరావు, బి.చిన్నారావు, వి. రామారావు, జి. మురళీకృష్ణ, ఎస్. శాంతకుమారిలను ఎన్నుకున్నారు. అదే విధంగా జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా బి.గంగరాజు, జి. కామేష్,కె.ధర్మరాయ్, జిల్లా కార్యనిర్వాహక సభ్యులుగాకె.సునీత, పి.గణపతి, ఆర్.వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. కార్యవర్గం ఏర్పాటైన అనంతరం నూతన కార్యవర్గం సభ్యులతోపాటు ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు.

## ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్స్‌కు ముగిసిన గడువు

### - ఎంపిడిఓ పైడితల్లి

**గరుగుబిల్లి, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఆదివారముతో గడువు ముగిసిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి తెలిపారు. గ్రామ సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్ర ఆటలు పోటీలకు సంబం ధించి రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 15వ తేదీతో ఆడుదాం ఆంధ్ర కు సంబంధించి రిజిస్ట్రే షన్ గడువు ముగిసిన ప్పటికీ ప్రభుత్వం మరో రెండు రోజులు పొడిగించడం జరిగిందన్నారు.ఇప్పటికే పోటీలకు అవస రమైన కిట్లులు పంపి ణీచేశా మని వెల్లడించారు. అదే విధంగా ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు సంబంధించి ఇప్పటికే కిట్లను పంపిణీచేయడం జరిగిం దని తెలిపారు. అదే విధముగా ఈఆటల పోటీలకు సంబంధించి మైదానాలను సిద్ధం చేయాలని ఇప్పటికే మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల వ్యాయామ ఉపాధ్యాయు లకు తెలియజేయడం జరిగిందన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2.98 లక్షల మంజూరు



**నర్సీపట్నం, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నర్సీపట్నం నియోజకవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీ ఇద్దరికి కలిపి రూ.2.68 లక్షల మంజూరు చేయడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలియజేశారు. ఈ మేరకు ఆయన చేతులు మీదుగా ఆదివారం ఆయా లబ్ధిదారు లకు చెక్కులను వైఎస్సార్‌సీపీ నర్సీపట్నం క్యాంప్ కార్యాలయంలో ఆదివారం అందజేశారు. నర్సీపట్నం మున్సిపాలిటీకి చెందిన చల్లా సతీష్‌కు రూ.2.50లక్షలు, భీమిరెడ్డి శారద కు రూ.18వేలు చొప్పున మొత్తం రూ.2.68లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గణేష్ చొరవతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్పందించి నిధులు మంజూరు చేసినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

### -జనసేన నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జి లోకం మాధవి



**విజయనగరం టౌన్, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** మన ఊరిలో జనవాణి కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం గుశిని పంచాయతీలో చల్లమల్లపేట గ్రామాన్ని నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి లోకం మాధవి సందర్శించారు. గ్రామంలో ప్రజలకు తమని తాము పరిచయం చేసుకుంటూ ప్రజాసమస్యలను వింటూ రాబోయే సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలలో వారు గెలిచిన వెంటనే మరెన్నో బహుళజాతి సంస్థలను నెల్లిమర్ల నియోజకవర్గానికి తీసుకువచ్చి ప్రతీ ఒక్క నిరుద్యోగులకు వారి విద్యార్హతలను బట్టి వారికి తగిన జీవనోపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు గురించి ప్రజలు ప్రస్తావిస్తూ ఉండగా ప్రతీ వాడలో ఇదే సమస్య వింటూ ఉన్నాను అసలు ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తుంది అని మండి పడ్డారు మరియు మన జనసేన ప్రభుత్వం వచ్చాక ప్రజలందరికీ త్రాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య లేకుండా పూర్తిస్థాయిలో ప్రజలందరికీ మరింత మెరుగుగా సేవలు అందించేందుకు జనసేన ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సీనియర్ సిటీజన్ల నుండి ప్రభుత్వ తీరు మరింత మెరుగుపడేలా సలహాలను తీసుకున్నారు మరియు వారు మరింత ఉత్సాహంగా పని చేసి పుట్టిన జన్మభూమి రుణం తీర్చుకుంటానని సెలవిచ్చారు. ఈ కార్యక్రమంలో కరుమజ్జి గోవింద్, సురేష్, వాసు, శేఖర్, నాగరాజు, రామచంద్ర, శివాజీ, యశ్వంత్, నాయుడు, బద్రి, కోటేశ్వరరావు, రేవల్ల రమణ పాల్గొన్నారు.

## నేడు లిడ్ ఇండియా ఫౌండేషన్ సి.ఎం.ఎల్.డి.పి శిక్షణ కార్యక్రమం



**విజయనగరం టౌన్, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** లిడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ఎంపిక చేసి వారిలో దేశం పట్ల, సమాజం పట్ల, విద్యపరంగా స్ఫూర్తిని నింపే కార్యక్రమం అయిన సి.ఎం.ఎల్.డి.పి. (క్రిటికాల్ మాస్ డెవలప్మెంట్ ప్రోగ్రాం) రెండో దశలో గుర్తించిన 440 మంది విద్యార్థులను ఛేంజ్ ఎజెంట్స్ గా మార్చేందుకు పాఠశాలలు హెడ్ మాస్టర్స్, టీచర్స్, వలంట్రీలు కి శిక్షణ కార్యక్రమన్నీ సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి 4 గంటలు వరకు స్థానిక జిల్లా పరిషత్ హాల్లో ఇవ్వబడును అని, ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిలుగా లిడ్ ఇండియా ఫౌండర్ డాక్టర్ ఎన్. బి. సుదర్శన్ ఆచార్య, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఏం. వెంకటేశ్వరావు పాల్గొని శిక్షణ ఇస్తారు అని ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.

## నారా లోకేష్ సభ ను విజయవంతం చేయాలి



**విజయనగరం టౌన్, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా పోలిపల్లి లో నిర్వహించు భారీ బహిరంగ సభ విజయవంతం చేయుటకు విజయనగరం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆదివారంసాయంత్రం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో నిర్వహించారు. ఈ సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున నియోజక వర్గ ఇంచార్జ్ అదితి గజపతి రాజు, రాష్ట్ర పరిశీలకులు శ్రీ గన్ని వీరాంజనేయులు, ఆర్.పి. భంజ్ దేవ్ మరియు నియోజకవర్గ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ధనుర్మాసం సందర్భంగా మేలుకొలుపు కార్యక్రమం

### - సూర్యంపంతులు, సర్పంచ్ మహేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం

### - అధిక సంఖ్యలో పాల్గొంటున్న భక్తులు



**గరుగుబిల్లి, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో ధనుర్మా సం సందర్భంగా నెలరోజులు పాటు మేలుకొలుపు కార్యక్రమం నునిర్వహిస్తున్నారు. ఈ మేరకు శ్రీఉమారామలింగేశ్వర స్వామిభజన మండలి ఆధ్వర్యంలో మేలుకొలుపు కార్య క్రమం జరుగుతోంది.మేలుకొలు పు కార్యక్రమంలో భాగంగా ఆయా వీధులలో భజన కీర్త నలు పాడుకుంటూ మేలుకొ లుపు కార్యక్రమమును నిర్వ హిస్తున్నారు.భక్తులు అందజేసే విరాళాలను గ్రామంలోని శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయముతో పాటు గ్రామం లోని రామాలయాల అభివృద్ధికి వినియోగించడం జరుగు తుందని శ్రీ ఉమారామలింగేశ్వ ర స్వామిభజన మండలి సభ్యు లు బంకుపల్లి సూర్యనారాయ ణశర్మ (సూర్యంపంతులు)బొంతాడ మహేశ్వరరావు (మహేష్),చింతాడ తవి టాచారి,చింతాడ రుద్రకోటేశ్వరరావులు తెలిపారు.1993 నుంచి ధనుర్మాసం నెలరోజులు మేలుకొలుపు కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## రోడ్డు విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ షాపులు కేటాయించాలి

### ఎమ్మెల్యేను కోరిన పిఎసిఎస్ అధ్యక్షులు సత్యదేవ



**రావికమతం, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట మెయిన్ రోడ్డు విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ షాపులను ప్రభుత్వమే కేటాయించాలని చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీని కొత్తకోట పి ఎ సి ఎస్ అధ్యక్షులు గుమ్మడు సత్యదేవ కోరారు. చోడవరం ఎమ్మెల్యే ధర్మ శ్రీ ఆదివారం కొత్తకోటలో మెయిన్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ వలన నాయి బ్రాహ్మణులు, చెప్పులు కుట్టుకునే వాళ్లు తదితర వృత్తి పనివారికి చెందిన వారు దుకాణాలు కోల్పోతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు అభివృద్ధికి ఆటంకం కాదని నిరుపేదలైన వారికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని కోరారు మండల పరిషత్ అధీనంలో కొత్తకోట లో ఉన్న ఎకరా 26 సెంట్లు ఖాళీ స్థలంలో మార్కెట్ యార్డ్ నిర్మించి నిరాశ్రయులుకి ఇవ్వాలని కోరారు అలాగే గ్రామంలో శిధిలావస్థకు చేరుకున్నా షాపింగ్ కాంప్లెక్స్‌ను పునరుద్ధించాలని కూడా కోరారు ఈ మేరకు ధర్మ శ్రీ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో పేదలను నిరాశ్రయులు ను చేయడం తమ ప్రభుత్వ అభిమతం కాదన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నాబార్డు నిధులు మంజూరు చేయించి రోడ్డు విస్తరణ వలన నిరాశ్రయులైన వారికి దుకాణాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోన లోవరాజు ఉప సర్పంచ్ పందల దేవా తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -2 ( ప్రిలిమినరీ) పరిక్షకు ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

**విజయనగరం బ్యూరో, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** ఎ.పి.పి.ఎస్సీ నిర్వహించే గ్రూప్-2 ప్రిలిమినరీ పరిక్షకు సంబందించి ఉచిత శిక్షణ కొరకు ఉమ్మడి విజయ నగరం జిల్లాకు చెందిన అర్హులైన బి.సి. ఎస్.సి. మరియు ఎస్.టి వర్గాలకు చెంది న అబ్యార్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదిని ఆంధ్రప్రదేశ్ స్టడీసర్కిల్ ఫర్ బ్యా క్వర్డ్ క్లాసెస్ డైరెక్టర్ కె. సందీప్ కుమార్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-2 కోసం ఈనెల తే.23/12/2023.ది. లోగా దరఖాస్తు చేసుకోవాలని చూచించారు. ఈ నెల 27 వ తేది నుంచి 50 రోజులు పాటు 80 మంది అబ్యర్థు లకు ఉచిత శిక్షణతో పాటు స్టైఫండ్ మరియు స్టడీ మెటీరియల్ ఇవ్వబడును. ఉచిత శిక్షణకు అభ్యర్థుల ఎంపిక డిగ్రీలో వచ్చిన మార్క్ ల మెరిట్ ప్రాతిపదికపై జరుగుతుందన్నారు. అర్హులైన అబ్యర్థులు తమ బయోడేటా తో పాటు పది, డిగ్రీ మార్క్ లిస్టులు, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, 2 పాస్ ఫోటో సైజు ఫోటోలు దరకాస్తుతో జతచేయాలని కోరారు. మిగతా వివరములు కొరకు 9603557333, 8330967871 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె బాట



అరకులోయ, డిసెంబర్ 17, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గిరిజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేపడతామని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్, సి ఐ టి యు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గిరిజన కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం మెరుపు సమ్మె చేపట్టారు. పాడేరు ఐటిడిఏ పరిధిలోని పద్మాపురం, కొత్తవలస హెచ్ ఎన్ టి సి, గిరిజన మ్యూజియంలలో పనిచేస్తున్న కార్మికులు విధులను బహిష్కరించి ఆందోళనకు దిగారు. పద్మాపురం ఉద్యానవన కేంద్రం, గిరిజనం మ్యూజియం ప్రధాన ద్వారాల ఎదుట గిరిజన కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ మేరకు ముందస్తు సమాచారం కోసం కార్మికులు మెరుపు సమ్మె చేపట్టి నిరసన వ్యక్తం చేశారన్నారు. పర్యాటకుల సందర్శనతో పద్మాపురం గార్డెన్, గిరిజన మ్యూజియంలకు గణనీయంగా ఆదాయం వస్తున్నప్పటికీ కార్మికు లకు కనీస వేతనం చెల్లించడం లేదని వారు విమర్శించారు. ఐటీడీఏ పర్యవేక్షణలో పనిచేస్తున్న గిరిజన కార్మికులందరికీ కలెక్టర్ గెజిట్ జీవో ప్రకారంగా వేతనాలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, ఆ దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి వేతనా లు చెల్లించకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్ట ప్రకారం ఈ ఎస్ ఐ పి ఎఫ్ వంటి సౌకర్యాలు కూడా కల్పించకపోవ డం దుర్మార్గమన్నారు. పద్మాపురం ఉద్యానవన కేంద్రంలో 2010, 2011 వ సంవత్సరంలో పిఎఫ్ పేరిట కార్మికుల వేతనాల్లో నుంచి 12 శాతం కోత విధించి ఆ సొమ్మును పిఎఫ్ కార్యాలయానికి చెల్లించకపోవడం విచారకరమని వారు వాపోయారు. ఇకనైన గిరిజన కార్మికులకు చెందిన ఆ డబ్బును పిఎఫ్ కార్యాల యంలో జమ చేయాలని పొద్దు. బాలదేవ్, వి. ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. గిరిజన కార్మికుల మెరుపు సమ్మెకు ఆదివాసీ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ నాయకు లు దాడి రాజు, డొంబు, రాంబాబు, చిట్టిబాబు, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోడ్డుపై గుంతలు సాక్షి పేపర్‌కి వైసీపీ నాయకులకి కనపడలేదా

### టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేమరశెట్టి శ్రీనివాసరావు



**మునగపాక, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** అనకాపల్లి అచ్చుతాపురం రోడ్ లో గుంతలు పడి రోడ్డు అద్వానంగా ఉన్న విషయం సాక్షి పేపర్ కి వైసీపీ నాయకులకి కనబడడం లేదా అని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేమరశెట్టి శ్రీనివాసరావు ఆరోపించారు. టిడిపి మండల శాఖ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన తిమ్మరాజుపేట మెయిన్ రోడ్డుపై ఆదివారం సాక్షి దినపత్రికను తగులు పెట్టారు. తప్పుడు వార్తలు రాస్తున్నందున సాక్షి దినపత్రికను తగులు పెట్టడం జరిగిందని టిడిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీమర శెట్టి శ్రీను మాట్లాడుతూ ఈ రోడ్డుపై గుంతలు అధికార పార్టీ నాయకులకు సాక్షి పేపర్‌కు కనపడలేదా అని ప్రశ్నించారు. తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు మాట్లాడుతూ పాదయాత్రగా నారా లోకేష్ బాబు నడిచి వస్తున్నప్పుడు తిమ్మరాజుపేట వద్ద పడిన గోతులను చూపించి, ఈ రోడ్డు అద్వాన పరిస్థితి గురించి వివరించారన్నారు. దానిని వక్రీకరిస్తూ సాక్షి దినపత్రిక వార్త రాయడం బాధాకరమని అందుకే ఈ పేపర్ను తగలబెడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెంటకోట విజయ్, ఉలింగల గోవిందా, ఆడారి జనార్దన్, పూసర్ల సత్యనారాయణ, దాడి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

## ప్రాణాంతక వ్యాధులు నివారించండి



**అరకులోయ, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని గిరిజన గ్రామాల్లో ప్రబలుతున్న ప్రాణాంతక వ్యాధుల నివారణకు తగు చర్యలు చేపట్టాలని మండల జెడ్పీటీసీ శెట్టి.రోషిణిఅశోక్ అన్నారు. సీజనల్ వ్యాధులను అదుపు చేయడంపై ఆమె మలేరియా అధికారులు, సిబ్బందికి ఆదివారం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మండల జెడ్పిటిసి శెట్టి. రోషిణి అశోక్ మాట్లాడుతూ గ్రామాలలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, విష జ్వరాలు వంటి వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. ఈ మేరకు గ్రామాల్లో ప్రబలుతున్న వ్యాధులను అదుపు చేయడంపై వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, దోమల ఉత్పత్తి ఎక్కువగా జరుగుతుండడం, కాచి మరగబెట్టిన నీళ్లను వినియోగించకపోవడం, నిల్వ ఆహార పదార్థాలను భుజించడం వంటి కారణాలవల్ల గిరిజనులు ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. అమాయక ఆదివాసీలు ప్రాణాంతక వ్యాధులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో బ్లీచింగ్ వినియోగించడం, స్ప్రేయింగ్ చేయించడం, ఫాగింగ్ చేయడం వంటి కార్యక్రమాలు వెంటనే చేపట్టి గ్రామాల్లో ప్రబలిన వ్యాధులను నిర్మూలించాలని మండల జెడ్పిటిసి శెట్టి.రోషిణిఅశోక్ సూచించారు. అనంతరం ట్రైబల్‌లో నిల్వ ఉన్న మురుగునీటిని, దోమల ఉత్పత్తి తీరును జెడ్పిటిసి పరిశీలించారు.

## విద్యుత్తు పొదుపు వారోత్సవాలు

### ఏఈ శంకరరావు వెల్లడి



**గరుగుబిల్లి, డిసెంబర్ 17, మేజర్ న్యూస్:** మండల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్తు పొదుపు వారోత్స వాలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఈ నెల 20వ తేదీ వరకు విద్యుత్తు పొదుపు వారోత్సవాలను నిర్వహించ నున్నామని మండల విద్యుత్ శాఖ ఏఈ బొంతాడ శంకరరావు తెలిపారు. విద్యుత్తు పొదుపు చేయడ ముడం వల్ల కలిగే ప్రయోజనాలు,అదేవిధంగా విద్యుత్తు అధికంగా వినియోగిం చ డం వల్ల కలిగే అనర్థాలను తెలియజేసేందుకు ఈవిద్యు త్తుపొదుపు వారో త్సవా లను నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఏఈ శంకర్రావు పేర్కొ న్నారు. అదేవి ధంగా ఎక్కువ రోజులు క్యాంపులు వెళ్ళిన పుడు ఫ్రిడ్జ్ లను ఆఫ్ చేయా లని తెలిపారు. ఎల్ఈడి బల్బు లను వాడాలన్నారు.అన్ని విద్యుత్తు ఉపకరణాల స్విచ్ లను ఆపివేయాలని పేర్కొన్నా రు.విద్యుత్తు సరఫరా పునరు ద్ధరణ జరిగిన తర్వాత ఒకటి తరువాత ఒకటి ఆన్ చేయా లన్నారు.గతముతో పోల్చి చూస్తే ప్రస్తుతం విద్యుత్ విని యోగం పెరిగిందన్నారు. ఈ మేరకు వినియోగదారులు విధిగా పొదుపు సూత్రాలను పాటించాలని కోరారు.

## కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి

### -డిప్యూటీ మేజర్ కోలగట్ల శ్రావణి- ఏ.ఎం.సి చైర్మన్ శశి భార్గవి



**విజయనగరం టౌన్, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకొని ఈనెల 19, 20, 21 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయా యాదవ్,ఏ ఎం సి చైర్మన్ శశి భార్గవి కోరారు. ఇందుకు సంబంధించిన టీషర్టు లను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక మహిళా పార్కులో పోటీలు చేపడుతున్నామన్నారు. మొదటి బహుమతిగా 50వేల, రెండవ బహుమతిగా 40 వేలు, మూడో బహుమతిగా 30 వేలు,నాలుగో బహుమతిగా 20 వేల రూపాయలు చొప్పున ప్రోత్సాహక నగదు బహుమతులను అందించనున్నామని తెలిపారు. రాష్ట్ర మహిళా కబడ్డీ జట్టులు ఇప్పటికే తమ వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు.రాష్ట్రస్థాయిలో కేవలం మహిళా క్రీడాకారులు కబడ్డీ పోటీలలో పాల్గొనడం ప్రాధాన్యతను సంతరించుకుందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లంక వరలక్ష్మి, పొట్నూరు పద్మ, కార్పొరేటర్లు తాళ్లపూడి సంతోషి కుమారి దుప్పాడ సునీత, రేగాన రూపా దేవి, తదితరులు పాల్గొన్నారు.

## వేదమంత్రాలలో ఆధ్యాత్మిక రహస్యాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

### ఆర్డీవో జయరాం



**నర్సీపట్నం, డిసెంబర్ 17, మెజర్‌న్యూస్:** వేదమంత్రాల్లో వున్న ఆధ్యాత్మిక రహస్యాలను ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తెలుసుకొని దాని కనుగుణంగా జీవితాలను మలుచుకోవాలని నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వీజయరాం అన్నారు. ఆదివారం స్థానిక శారదనగర్‌లోని నవనిర్మాణ సమితి కార్యాలయంలో వేదమంత్రాలలో ఆధ్యాత్మిక రహస్యాలు వేదసాహిత్య పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదాలకు స్వామి వివేకానంద పెట్టింది పేరు అని వేదపారాయణ చేయాలని ఆయన ఈరోజు పిలుపునిచ్చారని కానీ నేటి యువత దానికి విరుద్ధంగా వుందన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వుండాలన్నారు. వేద సాహిత్యం కోసం తెలుసుకోకపోతే జీవితం అగమ్య గోచరంగా మారుతుందన్నారు. ప్రస్తుత రోజుల్లో ఆధ్యాత్మికత భావాల మీద వేద సాహిత్యం మీద పుస్తకాలు వచ్చాయని వాటిని ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందన్నారు. 50 నుంచి 60సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు దీనికోసం తెలుసుకుని నేటి తరం యువతకు అనవసర విషయాల జోలికి పోకుండా వివరించవలసిన బాధ్యత వుందన్నారు. చిన్నతనం నుంచే పెద్ద బాలశిక్షణ వంటి పుస్తకాలను పిల్లలకు చదివించంతో పాటు వేదాల మీద కూడా సంపూర్ణ అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ ఎంపీపీ గండి సింహాద్రి, ఓంశాంతి టీం భాస్కరరావు, శంకరం మాష్టారు. యుఎస్‌వీసుబ్బయ్య, అధిక సంఖ్యలో మహిళలు, పిల్లలు, యువకులు పాల్గొన్నారు.

## షిరిడిసాయి ఆలయంలో ఘనంగా సుదర్శనహోమంలు

### పాల్గొన్న పలు ప్రాంతాలకు చెందిన భక్తులు



**గరుగుబిల్లి, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం లో ఆదివారం సుదర్శన హోమ ములు కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని సుదర్శన హోమములు జరిపించుకున్నా రు.ఈమేరకుఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుదర్శనహోమములు కార్యక్రమంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగ కర్త అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్ఠాపకులు ఎస్ వివిఎల్ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో అర్చకులు సత్తె నరసింహాచార్యులు ఆధ్వ ర్యంలో సుదర్శన హోమంలు కార్యక్రమమును నిర్వహిం చామని కమిటీ సభ్యులు తెలిపారు.అదేవిధముగా పార్వతీపురంమ న్యంజిల్లా నుంచి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హోమములు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

## వైసీపీ మహిళా విభాగం జిల్లా కార్యదర్శిగా వెంకటరమణమ్మ



**జలుమూరు, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** వైసీపీ మహిళా విభాగం జిల్లా ప్రధా న కార్యదర్శిగా జలుమూరు మండలం జోనంకి సర్పంచ్ గురుగుబెల్లి వెంకటర మణమ్మ నియమితులయ్యారు. సర్పంచ్ కుటుంబం మొదటి నుంచి ధర్మాన కృష్ణదాస్ కుటుంబానికి, వైసీపీకి విధేయులుగా ఉంటోంది. ఈ సందర్భంగా వెంకటరమణమ్మ మాట్లాడుతూ. ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించినందుకు మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద రావు, సభాపతి తమ్మినేని సీతారాం, యువ నాయకుడు కృష్ణ చైతన్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజులకు ధన్యావాదాలు తెలిపారు. అలాగే ధర్మాన ప్రియమ్మ, జలుమూరు ఎంపీపీ వాన గోపి, మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాంలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సామాజిక సేవలో పించన్ దారుల పాత్ర కీలకమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

### జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు



**విజయనగరం బ్యూరో, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** ఆదివారం అఖిలభారత పింఛన్ దారుల సంఘం వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా వార్షికోత్సవానికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ పదవీ విరమణ కేవలం ఉద్యోగానికే గాని సామాజిక సేవకు అడ్డు కాదని అన్నారు. పింఛన్ దారులు సమిష్టిగా కృషి చేసినట్లయితే ఎన్నో విజయాలు సాధించవచ్చని అన్నారు. ఉద్యోగాలలో అందించిన సేవలను భవిష్యత్తులో కూడా సమాజానికి వినియోగపడాలని ఆశించారు. పించన్ దారులు ఎంతో ధైర్యాన్ని కలిగి సమాజాభివృద్ధికి ముందుండి నడిపించాలని అన్నారు. వారి యొక్క సూచనలు సలహాలు సమాజానికి ఎంతో అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. పించన్ దారులకు ఏ అవసరం ఉన్న తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సంఘం తరపున ఏ కార్యక్రమాన్ని తలపెట్టిన ఆర్థికంగా, హార్దికంగా తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, పింఛన్ దారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

